281) లలిత / ఖరహరప్రియ

ప|| ఆయనాయ చాలు జాలు అంతసేయకు | నాయముల బెట్టి నిన్ను నవ్వించజాలనా ||

చ|| సిగ్గున నూరక చెక్కు చేతితో నుంటిగాక | దగ్గరి మాటలాడ నిన్ను దడవా నాకు |
వెగ్గళించి నీమాట వేలుచుకొనుచుంటిగాక | యెగ్గులెంచి వొలవేయ నెంతకైనా నేరనా ||

చ|| సారె సారె గన్నుల నీ సరిత చూచితిగాక | తారుకాణలకు దియ్య దడవా నాకు |
గారవపు నీమోహము కన్నదాకా నుంటిగాక | బీరమాడి నీతో నింత పెనగ నోపనా ||

చ|| నిలుచుండి నేచేతకు నివ్వెరగందితి గాక | తలపెల్ల దెలియగ దడవా నాకు |
బలిమి శ్రీవేంకటేశ పాయకిట్టె కూడితివి | అలమేలు మంగను నేనంత నేరనా ||